


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 25 జనవరి 2026



# అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఏప్రిల్ 11న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన
- అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ల ఏర్పాటు
- అవసరమైన చోట్ల బీసీ స్టడీ సర్కిళ్ల నిర్మాణం
- త్వరలో బీసీ రక్షణ చట్టానికి తుదిరూపం
- బీసీల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి సవిత
- పలు బీసీ సంఘాల ప్రతినిధులతో మంత్రి సవిత భేటీ



**విజయవాడ బ్యూరో, జనవరి 24, మేజర్ న్యూస్ :** అమరావతిలో మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. వచ్చే ఏప్రిల్ 11వ జ్యోతిరావు పూలే 200ల జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పూలే స్మృతి వనం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ లు నిర్మించనున్నామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్లు లేనిచోట్ల నూతన స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల బాగు కోరుకునేది కూటమి ప్రభుత్వమేనని, బీసీలు ఆత్మగౌరవంతో జీవనం సాగించేలా చట్టాలతో పాటు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పలు బీసీ సంఘాల నేతలతో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ మంత్రి సవిత శనివారం సమావేశమయ్యారు. 19 నెలల కూటమి పాలనలో బీసీల అభ్యున్నతికి అమలు చేసిన పథకాలతో పాటు త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఏయే పథకాలు అమలు చేస్తే బీసీలకు మరింత ఆర్థిక దన్ను లభిస్తోందో సంఘాల వారీగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను మంత్రి సవిత దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, టీడీపీతోనే బీసీలకు ఆర్థిక, సామాజిక,

మిగతా 2లో

## రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు
# కూటమి అడుగులు

- స్వచ్ఛ నగరంగా విజయవాడ ఎప్పుడు ముందు ఉండాలి : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- ప్రతి ఒక్కరు వ్యర్థాల నుండి సంపద సృష్టించాలి : గద్దె రామ్మోహన్, శాసనసభ్యులు
- విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
- ముఖ్యఅతిథులుగా ఎంపీకేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరు

**విజయవాడ జనవరి 24, మేజర్ న్యూస్ :** ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం తో పాటు రాష్ట్రాన్ని పరిశ్రుభంగా ఉంచే దిశగా అడుగు వేస్తోంది. స్వచ్ఛ నగరంగా విజయవాడ ఎప్పుడు ముందు ఉండాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట లో

మిగతా 12లో



# గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యం

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**పెడన, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నుంచి గూడూరుకు సైకిల్ తొక్కి ప్రయాణించిన జిల్లా కలెక్టర్ గ్రామాల్లో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఉదయం జిల్లా కలెక్టర్

2






# అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం





(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ గుర్తింపు లభించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. మహిళలకు, బీసీలకు పాలనలో భాగస్వాములను చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను అక్కున చేర్చుకున్నారన్నారు. బీసీల కుల వృత్తుదారులకు భరోసా ఇచ్చేలా సీఎం చంద్రబాబునాయుడు ఆదరణ, ఆదరణ 2.0 అమలు చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో, త్వరలో రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకం అమలు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతి వనాన్ని అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు. వచ్చే ఏప్రిల్ 11న జ్యోతిరావు పూలే 200వ జయంతి భారీ ఎత్తున నిర్వహించనున్నామన్నారు. అదే రోజు జ్యోతిరావు పూలే స్మృతి వనానికి సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా భూమి పూజ చేయనున్నామన్నారు. అమరావతిలో అయిదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ బీసీ స్టడీ సర్కిల్ కు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టనున్నామన్నారు. 28 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవనాలు నిర్మించనున్నామన్నారు. ఈ భవనాల కోసం ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లకు స్థలాలు కేటాయించాలని ఆదేశించామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్లు లేని జిల్లాల్లో నూతన స్టడీ సర్కిళ్లు నిర్మిస్తున్నామన్నారు. అమరావతిలో అయిదెకరాల్లో రాష్ట్ర స్థాయి బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

**త్వరలో బీసీ రక్షణ చట్టం**

బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా బీసీల ఆత్మగౌరవానికి భంగం కలగనీయకుండా త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ చట్ట రూపకల్పనకు తుది రూపు ఇస్తున్నట్లు తెలిపారు. బీసీలకు మేలు చేసేలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం వల్ల ఎక్కువగా లబ్ధి పొందినది బీసీ బిడ్డలేనన్నారు. బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీసీ బిడ్డల సాంకేతిక విద్య కోసం కంప్యూటర్ లేబ్ లు ఏర్పాటు చేశామన్నారు. బీసీ యువత ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడాలన్న లక్ష్యంతో సివిల్ సర్వీసెస్, మెగా డీఎస్సీ కోసం ఉచిత కోచింగ్ అందజేశామన్నారు. ప్రస్తుతం రెండో విడత బ్యాచ్ కు సివిల్స్ కోచింగ్ అందజేస్తున్నామన్నారు.

**డెడికేషన్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం**

డీఎన్టీ కులాలకు గుర్తింపు కార్డులు అందజేయాలని మంత్రి సవిత దృష్టికి బీసీ సంఘాల ప్రతినిధులు తీసుకొచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, ఈ అంశం ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు దృష్టిలో ఉందని, డీఎన్టీ కులాల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కుల గణనకు త్వరలో డెడికేషన్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో బీసీలపై దాడులు, అఘాయిత్యాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తోందన్నారు. బీసీల సమస్యల పరిష్కారానికే ఈ సమావేశం నిర్వహించినట్లు మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమావేశంలో వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు యరసాని నాగేశ్వరరావు, వై.నూకాలమ్మ, ఎల్.వెంగళరావు, ఏ. ఆదిశేషు, వీరవల్లి శ్రీనివాసులు, బత్తుల రమణయ్య, పి. జయప్రకాశ్, ఏ.వరప్రసాద్ యాదవ్, వెంకటరమణరాజు, ఎస్.గోపాల్, ఎస్.నాగరాజు అవుల శిరశేఖర్ యాదవ్, పూసల రవి, జె.శ్రీనివాస్ గౌడ్, డి.మల్లికార్జునరావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కూటమి అడుగులు



(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం జోనల్ కమిషనర్ కె. షమ్మీ అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ ను ఎల్లప్పుడు స్వచ్ఛ నగరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం వలన ప్రజలలో స్వచ్ఛతపై అవగాహన కలగటమే కాకుండా వారి దినచర్యలో ఒక భాగమైపోయింది అన్నారు. విజయవాడ నగరాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సహకరిస్తుందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటుందని అన్నారు. వరదల సమయంలో నూతన సాంకేతికతను ఉపయోగించి పారిశుధ్య పనులు నిర్వహించటం జరిగిందన్నారు. ప్రజలు పర్యావరణహితమైన వస్తువులను వాడాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అదే విధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకానికి ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన గుడ్డ సంచులను వాడాలని పిలుపునిచ్చారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై బాధ్యతగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్దనే వ్యర్థాలను విభజించి, పారిశుధ్య కార్మికులకు అందించాలని కోరారు. ఇంటింటి వ్యర్థాల సేకరణ జరిగేటప్పుడు తడి చెత్త, పొడి చెత్తగా విభజించి వ్యర్థాలు ఇచ్చినచో వ్యర్థాల నుండి సంపద సృష్టించవచ్చని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల జీరో గ్యాప్ శానిటేషన్ అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోటు లేకుండా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, శాలివాహన, కుమ్మరి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సామ్రాజ్యం, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది తో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యం

(మొదటిపేజీ తరువాయి)





మచిలీపట్నం నుంచి గూడూరుకు సైకిల్ పై ప్రయాణించి గ్రామంలో పర్యటించారు. గూడూరులో గ్రామ సచివాలయం సమీపంలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం పురోగతి, గ్రామంలో జడ్పీ నిధులతో కొత్తగా నిర్మించిన డ్రైనేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని కొంతమంది గృహాలను సందర్శించి ఇంటి చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేస్తున్నారా, సిబ్బంది క్రమం తప్పకుండా వచ్చి చెత్త తీసుకెళ్తున్నారా అని ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. ఏర్పాటు చేస్తున్న మరుగుదొడ్లను క్రమం తప్పకుండా శుభ్రం చేసి నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. తమ గ్రామంలో ప్రధానంగా తాగునీరు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, ముక్కొల్లు స్కీము నుంచి వస్తున్న నీరు నాణ్యతగా లేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు, నీటి నాణ్యత పరీక్షలపై ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నుంచి తెలుసుకొని సమస్య ను పరిష్కరించాలని సూచించారు. అవసరమైన వారికి ఎన్ఆర్ఈజీఎస్ కింద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ను పరిశుభ్రంగా, చెత్తరహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా ఈ నెలకు జీరో గ్యాప్ శానిటేషన్ ఇతివృత్తంతో కార్యక్రమం చేపట్టిందని దీని ద్వారా ఇంటింటా చెత్త సేకరణ, తడి-పొడి చెత్త విభజన, ప్లాస్టిక్ రహిత పరిసరాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డు ఉండాలని, లేనివారికి ప్రభుత్వం మంజూరు చేస్తుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. అదేవిధంగా జిల్లాలో పెద్ద సంఖ్యలో కమ్యూనిటీ మరుగుదొడ్ల (శానిటరీ కాంప్లెక్స్) నిర్మాణాలను చేపడుతున్నామని, ప్రధానంగా జనసంచారం గల బహిరంగ ప్రదేశాలు బస్టాండ్లు, ప్రభుత్వ వసతి గృహాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి ప్రదేశాలలో శానిటరీ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాలువల శుభ్రతకు (మాన్యువల్ స్కావెంజింగ్) మనుషులతో కాకుండా పూర్తిగా యంత్రాల ద్వారా శుభ్రం చేసే పద్ధతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ఆ దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డీపీఓ జె అరుణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నెల్సన్ పాల్, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన్ రావు, జడ్పీటీసీ వేముల సురేష్ బాబు, తహసిల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో శైలజ, ఇంజనీరింగ్ అధికారులు జవహర్, నాగరాజు, గ్రామ సర్పంచ్ లింగం సులోచన రాణి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# నగరంలో సందడిచేసిన మిస్టర్ వర్క్ ఫ్రం హోం చిత్ర యూనిట్



**విజయవాడ మేజర్ న్యూస్ :** నగరంలో మిస్టర్ వర్క్ ఫ్రం హోం చిత్ర యూనిట్ సందడి చేసింది. వ్యవసాయానికి ఆధునిక టెక్నాలజీ అనుసంధానిస్తే ఎలా ఉంటుందో వెండితెరపై ఈ ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు చూపించనున్నామని హీరో త్రిగుణ్ తెలిపారు. వచ్చే వారంలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నామని ప్రేక్షకులు తమ చిత్రాన్ని ఆదరించాలని ఆయన కోరారు. బెంజి సర్కిల్ సమీపంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిస్టర్ వర్క్ ఫ్రం హోం చిత్ర హీరో త్రిగుణ్ మాట్లాడుతూ తాను నటించిన ఈశా చిత్రాన్ని కూడా ప్రేక్షకులు విజయవంతం చేశారని వ్యవసాయం కథాంశంతో మిస్టర్ వర్క్ ఫ్రం హోం చిత్రంతో ప్రేక్షకులు ముందుకు రానున్నట్లు ఆయన చెప్పారు. తాను కొత్త దర్శకులతో ఇప్పటివరకు 20 చిత్రాలు చేశానని, ఈ చిత్రం కూడా నూతన దర్శకుడు తోనే చేసినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ చదివిన అబ్బాయి వ్యవసాయం ఎందుకు చేయాలి అనే కథాంశంతో ఈ చిత్రాన్ని దర్శకుడు చక్కగా తీశారని చెప్పారు. వ్యవసాయం నేపథ్యంలో ఇప్పటివరకు చాలా చిత్రాలు వచ్చాయని అయితే ఈ చిత్రం అన్నిటికన్నా భిన్నంగా ఉంటుందని వివరించారు వ్యవసాయానికి ఆధునిక టెక్నాలజీ జోడిస్తే ఎలా ఉంటుందో ఈ చిత్రం ద్వారా వెండితెరపై తెలుగు ప్రేక్షకులకు చూపించనున్నామని అన్నారు ఈ చిత్రంలో లవ్ ట్రాక్ కూడా చాలా బాగుంటుందని ప్రముఖ హాస్యనటులందరూ ఈ చిత్రంలో తమ కామెడీతో ప్రేక్షకులను నవ్వించే ప్రయత్నం చేస్తారని చెప్పారు. ఈ చిత్రం పూర్తి కుటుంబ కథా చిత్రం అని ఈ చిత్రంలో ఏ విధమైన అసభ్య సన్నివేశాలు ఉండవని కుటుంబ సమేతంగా వచ్చి ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు అని అన్నారు. అనంతరం హీరోయిన్ పాయల్ మాట్లాడుతూ తాను కూడా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినట్లు చెప్పారు. నేటి తరానికి వ్యవసాయం అంటే ఏమాత్రం తెలియడం లేదని అందుకే ప్రతి ఒక్కరూ వారంలో ఒక్కరోజైనా వ్యవసాయం ఎలా చేస్తారు అనే వివరాలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మిస్టర్ వర్క్ ఫ్రం హోం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని ఆమె కోరారు. అనంతరం దర్శకుడు మధుదీప్ మాట్లాడుతూ నేటి తరంలో శ్రీకృష్ణుడు ఆధునిక టెక్నాలజీతో వ్యవసాయం చేస్తే ఎలా ఉంటుందో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు చూపించనున్నట్లు చెప్పారు. ప్రస్తుత వ్యవస్థలో పెళ్లి అనేది వెంటిలేటర్ పై ఉందని పెళ్లి జరిగిన వారం రోజుల్లోనే విడాకులు కూడా తీసుకునే పరిస్థితులు వచ్చాయని మ్యారేజ్ సిస్టంకు ఒక సొల్యూషన్ ఈ చిత్రం ద్వారా ఇచ్చినట్లు చెప్పారు. ఈ చిత్రంలో క్లైమాక్స్ ద్వారా ఒక సందేశాన్ని ప్రజలకు అందించనున్నట్లు ఆయన తెలియజేశారు. వచ్చేవారంలో చిత్రాన్ని విడుదల చేసే ప్రయత్నం చేస్తున్నామని ఆయన వివరించారు. అనంతరం నిర్మాత అరవింద్ మాట్లాడుతూ దర్శకుడు మణిదీప్ చెప్పిన కథ వెన్న వెంటనే చిత్రం నిర్మించేందుకు తాము సిద్ధమయ్యామని హీరోయిన్ పాయలు నటన ఈ చిత్రంలో అత్యద్భుతంగా ఉందని అన్నారు. ప్రముఖ కమెడియన్స్ అందరూ ఈ చిత్రంలో నటించారని వారి వారి పాత్రలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు గన్నవరం విద్యార్థులు



**గన్నవరం, జనవరి 24, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు గన్నవరం విద్యార్థులు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ గోగులముడి విజయ్ తెలిపారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల శివారులో ఉన్న ఏకత్వ ఇంటర్నేషనల్ స్కూల్లో జిల్లా స్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్స్ పోటీలు జరిగాయి. వివిధ పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు ఫిబ్రవరి 14 15 తేదీల్లో గుంటూరు జిల్లా సత్తెనపల్లి లో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి గన్నవరంలో ఉన్న శ్రీ మల్లికార్జున హై స్కూల్ లో ఏడో తరగతి చదువుతున్న మానికొండ సాయి ప్రశాంత్ జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. అలాగే బాలురు విభాగంలో చైతన్య స్కూల్లో చదువుతున్న కే హవిష్ రత్న కూడా ఎంపికైనట్లు తెలిపారు. అలాగే బాలికల విభాగంలో గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మానికొండ సాయి సత్య చిన్మాయి కూడా రాష్ట్రస్థాయి షూటింగ్ వాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ కోచ్ రత్న శేఖర్, హనీష్ తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయి సందర్శన

**మొవ్వ మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం మండల కేంద్రమైన మొవ్వ, కోసూరు గ్రామాలలో మినుము పంటను శనివారం క్షేత్ర సందర్శన చేశారు. ఇందులో భాగంగా కే.వి.కే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి మినుము సాగులో కాండం గజ్జి తెగులు యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ప్రస్తుత కాలంలో మినుములో మొక్కలు చనిపోతున్నాయి అని నీటి తడులు ఇచ్చిన తర్వాత మొక్కలు చనిపోవడం ఇంకా ఎక్కువ అవుతుందని, యాజమాన్యం కొరకు మెటలాక్సిల్ + మాంకోజెబ్ మందును 400 గ్రా. ఎకరానికి చొప్పున పిచికారీ రూపంలో కాకుండా నేలను తడిచేలా చూసుకోవాలని తెలిపారు. పొగాకు లద్దె పురుగు యాజమాన్యంకై నొవల్యూరాన్ మందును ఎకరానికి 200 మిలీ చొప్పున పిచికారీ చేసుకోవాలని తెలిపారు. గుడ్ల సముదాయము, తొలి దశ పిల్ల పురుగులు గమనించినప్పుడు వేప నూనె 5 మిలీ లీటరు నీటికి చొప్పున పిచికారీ చేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రేవతి పలువురు రైతులు పాల్గొన్నారు.

# బాలికల సాధికారతే దేశ అభివృద్ధికి పునాది



**గన్నవరం, జనవరి 24, మేజర్ న్యూస్ :** నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల పాఠశాల) లో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రశాంతి హాజరై మాట్లాడుతూ, బాలికలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలు చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణతో చదువులో రాణించి లక్ష్యాలను సాధించాలన్నారు. సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి విద్య ఒక్కటే ప్రధాన మార్గమని స్పష్టం చేశారు. ప్రభుత్వం బాలికల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. పేదరికం, నిరక్షరాస్యత, బాల్య వివాహాలు వల్ల బాలికల్లో ఆరోగ్య, మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి సామాజిక దుష్ప్రవర్తనలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన బాధ్యత ఉందన్నారు. బాలికలపై ఎటువంటి వేధింపులు, అసభ్య ప్రవర్తన జరిగితే పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాలికలకు చిన్న వయస్సు నుంచే "గుడ్ టచ్ బ్యాడ్ టచ్"పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ వాణి, అంగన్వాడీ సూపర్వైజర్ నాగపద్మావతి మాట్లాడుతూ... బాలల సంరక్షణ, ఆరోగ్యం, విద్య, స్వేచ్ఛ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులపై సమాజం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ డి. వెంకటేశ్వరావు మాట్లాడుతూ, మహిళలకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి ఇంట ఆడపిల్ల పుట్టినప్పుడు లక్ష్మీదేవి పుట్టిందని ఆనందిస్తారని పేర్కొన్నారు. బాలికలు తమ హక్కులను కాపాడుకుంటూ స్వేచ్ఛగా జీవించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తు దెబ్బతింటుందని, ఇటువంటి ఘటనలు తెలిసిన వెంటనే ఉపాధ్యాయులు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. పార్వతి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## రుణం చెల్లించలేదని ఇల్లు జప్తు..

### ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ తీరుతో ఇంటి యజమాని ఆత్మహత్య



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ ఇల్లు జప్తు చేసిందనే అవమాన భారంతో ఇంటి యజమాని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పెదపారుపూడి మండలంలోని యలమర్రు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గేదేల హరి ఓంప్రసాద్ (44) ఇంటి నిర్మాణం కోసం రెండేళ్ల క్రితం 10.98 లక్షల రూపాయలను విజయవాడలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ నుంచి రుణం తీసుకున్నాడు. ఇందులో కొంత చెల్లించాడు. గత సంవత్సరం నుంచి ఆర్థిక ఇబ్బందుల వల్ల మిగతా రుణం కట్టలేకపోయాడు. దీంతో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు కోర్టుకు వెళ్లగా వారికి అనుకూలంగా ఉత్తర్వులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు ఓంప్ర సాద్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు కోర్టు ఉత్తర్వులను చూపించి, ఇంటి గోడకు ఉత్తర్వుల ప్రతిని అంటించి ఇంటికి తాళం వేశారు. ఈ అవమానాన్ని భరించలేక ఓంప్రసాద్ గ్రామంలో ఉన్న రామాలయం గుమ్మానికి ముందు ఉన్న గేటుకు టవల్ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య స్వప్న, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఓంప్రసాద్ వ్యవసాయ కూలీగా జమున సాగిస్తున్నాడు. సమాచారం అందుకున్న పెదపారుపూడి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్.శ్రీధర్ బాబు తెలిపారు.

## ఉప్పులూరు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వర్ల, వీరంకి





**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామ దళితవాడకు చెందిన యువకులపై ఉప్పులూరు కోడిపందాలు బరిలో జరిగిన దాడి సంఘటనలో ఉన్న బాధిత వ్యక్తులను, వారి కుటుంబ సభ్యులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమని పోలీసు ఉన్నతాధికారితో మాట్లాడి చెరలో ఉన్న బాధితులను వెంటనే విడిపించి 24 గంటలలో దౌర్జన్యం చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయించామన్నారు. పోలీసులు సకాలంలో స్పందించడం వలన పెనుమూడి వెంకటరత్నం, వల్లూరు సురేష్, గొల్లపల్లి మధు, మరో 8 మందికి న్యాయం చేయగలిగామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని పేర్కొంటూ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, పోలీసు యంత్రాంగాన్ని అభినందించారు. దళితులపై ఎటువంటి దౌర్జన్యకర సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకి తెలియజేశారు. కేసు వివరాలు తెలుసుకొని సంబంధిత దోషులకు శిక్షపడేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ 'క్రాఫ్టెడ్ బై భారత్' సేల్

**విజయవాడ మేజర్ న్యూస్ :** స్వదేశీ ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, తన ప్రధాన కార్యక్రమమైన సామర్థ్ సేల్ ఈవెంట్ 'క్రాఫ్టెడ్ బై భారత్' 11వ సంచికను ప్రకటించింది. ఈ నెల 26న జరగనున్న ఈ సేల్, భారత గణతంత్ర దినోత్సవం 77వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించబడనుంది. ఈ సేల్‌లో భాగంగా, ఫ్లిప్‌కార్ట్ యాప్, వెబ్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రత్యేకంగా రూపొందించిన 'క్రాఫ్టెడ్ బై భారత్' స్టోర్‌ఫ్రంట్ అందుబాటులోకి తీసుకురానుంది. ఇందులో వార్లీ, పట్టచిత్ర, మధుబని, పిచ్వాయ్, టెర్రకోట వంటి 200కు పైగా సంప్రదాయ కళారూపాలు ప్రదర్శించబడతాయి. అంతేకాకుండా, మృదువైన ఐవరీ కలపతో తయారు చేసిన చేతిపని బొమ్మలు, చెక్క కళాకృతులు, హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులు, ప్రాంతీయ చిత్రకళలు కూడా ఇందులో భాగమవుతాయి. దేశవ్యాప్తంగా ఉన్న 2,300 మంది పైగా కళాకారులు, నేతకారులు, చిన్న వ్యాపారులు ఈ సేల్‌లో తమ ఉత్పత్తులను ప్రదర్శించనుండగా, ప్రతి ఉత్పత్తి భారతదేశపు స్థానిక సంస్కృతి, వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుంది.




## కెయూఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ భారతదేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ గురించి దాన్ని నిలబెట్టుకోవడానికి ఓటరుగా మన వంతు నిర్వర్తించాల్సిన కర్తవ్యం గురించి విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు కున్న విసిష్టత, ప్రాముఖ్యత గురించి చెప్పారు. తదుపరి వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.వి బసవేశ్వర రావు మాట్లాడుతూ 18 సం.లు నిండినా ఇంకా ఓటు నమోదు చేసుకోని విద్యార్థులు ఎవరైనా ఉంటే గనుక యుద్ధ ప్రాతిపదికన ఆ కార్యక్రమాన్ని పూర్తిచేసుకోవాలని, ఓటు యొక్క విలువ తెలుసుకొని ముందుకు సాగాలని విద్యార్థులను ఉద్దేశించి చెప్పుకొచ్చారు.ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ విజయ్ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు దుర్గాప్రసాద్ రాజులపాటి, రంగ శ్రీ, డా. రవి, డా సల్మా డా. శేషారెడ్డి, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## వేయింగ్ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయండి



**పెడన, మేజర్ న్యూస్ :** స్థానిక పెడన టు గుడివాడ రోడ్డులో గల డంపింగ్ యార్డ్‌లో లెగసి వేస్ట్ క్లియరెన్స్ పనులు జరుగుటకు గాను ఏర్పాటు చేస్తున్నటువంటి వేయింగ్ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ మున్సిపల్ వైయస్సార్ సిపి కౌన్సిల్ సభ్యులు కటకం ప్రసాద్ చైర్పర్సన్ కటకం నాగ కుమారి ఆదేశాల మేరకు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కాగిత సీతరామాంజనేయులు, తరుణి ఏజెన్సీ వారు ఉన్నారు.

## అబ్బాస్‌ను పరామర్శించిన వైసీపీ నాయకులు



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అలినఖిపాలెం వైఎస్ఆర్సిపి నాయకులు ఫరాహాత్ అబ్బాస్ ఇటీవల కంటికి సప్త చికిత్స చేయించుకోగా పార్టీ నాయకులు పలువురు శనివారం ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకుని ఆయనకు ధైర్య వచనాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వాలింటర్ విభాగం అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ, కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపిటిసి సభ్యులు గురిందపల్లి వంశీ, పామర్రు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తదితరులు అబ్బాస్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.

## తాడంకి హైస్కూల్‌లో అంతర్జాతీయ విద్యా దినోత్సవం




**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ విద్యా దినోత్సవంను పురస్కరించుకుని మండల పరిధిలోని తాడంకి జిల్లా పరిషత్ పీఎం ఉన్నత పాఠశాలలో వివిధ రకాల విద్యా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల విద్యా సంబంధిత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.యస్.ఎన్.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, జంపాన రఘు, పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి







**పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)**

**పార్కుల ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందిస్తున్నాం**

**శాసనసభ్యులు గద్దె రామ్మోహన్**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ వారు ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేసి ప్రజలకు అందిస్తున్నారని కేశినేని శివనాద్ చిన్ని అన్నారు. శనివారం ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట లో ఎలక్ట్రిసిటీ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాద్ చిన్ని, తూర్పు నియోజకవర్గం గద్దె రామ్మోహన్ పాల్గొని ఎలక్ట్రిసిటీ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారని ప్రజలు దీన్ని వినియోగించి ఆరోగ్యంగా ఉండాలని, ప్రతిరోజు తమ కార్యచరణలో భాగంగా ప్రజలు ఓపెన్ జిమ్ని వినియోగించి ఫిట్ గా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభలు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు నగరపాలక సంస్థ విస్తృతంగా పార్కుల ఏర్పాటు చేపడుతుందని అందులో భాగంగా ఎలక్ట్రిసిటీ కాలనీలో ఓపెన్ జిమ్ పార్క్ ను ఇవాళ ప్రారంభించినందుకు తమకే ఎంతో ఆనందంగా ఉందని ప్రజలందరూ దీన్ని వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరు ఆనందంగా ఆరోగ్యంగా ఉంటేనే అది నిజమైన అభివృద్ధి అని అన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గిస్తూ, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు గరపాలక సంస్థ 16.72 లక్షల వ్యయంతో ఎలక్ట్రిసిటీ కాలనీలో ఎలక్ట్రిసిటీ పార్కును నిర్మించారని తెలిపారు. కావున ప్రజ లందరూ దీన్ని సద్వినియోగం చేసుకొని ఆనందంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ ముమ్మినేని వెంకట ప్రసాద్, శాలి వాహన కుమ్మరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి. వెంకటనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం మొన్న గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి-2026 పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న 10వ తరగతి విద్యార్థులు 151 మందికి దాతల సహకారంతో యస్. యస్. సి. స్టడీ మెటీరియల్స్ అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరపనేని రవిప్రసాద్ అధ్యక్షత వహించారు.పాఠశాల ఎస్.ఎమ్.సి.ఛైర్మన్ గడ్డం కుమార్,నున్న మాజీ ఎమ్.పి. పి.యర్కారెడ్డి నాగిరెడ్డి,దాతలు, వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ మర్రెడ్డి పుల్లారెడ్డి, గ్రామ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు భీమవరపు ముత్తారెడ్డి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి,వారికి అభినందనలు తెలియచేశారు.పాఠశాల విద్యార్థులు రెగ్యులర్ గా హాజరై 100% పాసై పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు సూరపనేని రవిప్రసాద్ మాట్లాడుతూ దాతలకు ధన్యవాదములు తెలియచేశారు. మన పాఠశాల విద్యార్థి జిల్లాలో అత్యధిక మార్కులు 591/600 సాధించాడని, ఐఐటి లో 6గురు విద్యార్థులు సీట్లు సాధించారని, ఈ సంవత్సరం విద్యార్థులు ఈ రికార్డులు బ్రేక్ చేయాలని, 100% రిజల్ట్ సాధించాలని కోరారు. పాఠశాల ఎస్.ఎమ్.సి. ఛైర్మన్ గడ్డం కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో మంచి ఫలితాలను సాధించగలరని అన్నారు.దాతలందరికీ ధన్యవాదాలు తెలియచేశారు. ఇదే విధంగా పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు కూడా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దండు సుబ్రహ్మణ్యం రాజు,జి.శేషిరెడ్డి,జి. రామకృష్ణారెడ్డి,పాఠశాల టీచర్స్ డి.గోపీనాథ్, సి.హెచ్.పద్మావజీ, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఇనుప బీరువా బహుకరణ



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐనపూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు, కూడేరు గ్రామ వాస్తవ్యులు, విశ్రాంత ఉద్యోగి అంగడాల శేషగిరిరావు పదివేల రూపాయలు ఖరీదు చేసే పెద్ద ఇనుప బీరువాను బహుకరించారు. ఈ బీరువాను అంగడాల శేషగిరిరావు తన బంధువు అంగడాల అజయ్ ద్వారా పాఠశాలకు పంపించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇనుప బీరువాను పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ దూడల శివనాగభవాని, ఐనపూరు, కూడేరు గ్రామ సర్పంచ్‌లు, కొండా జయలక్ష్మి బసివిరెడ్డి దంపతులు, వీర్ల నాగరాజు, కూడేరు గ్రామ ఎంపీటీసీ సభ్యులు వీర్ల ఆదిశేషు, గ్రామ పెద్దలు డొక్కు వినోద్ కుమార్ ల సమక్షంలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావుకు అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాట్లాడుతూ దాతలకు పాఠశాల విద్యా కుటుంబం అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్ఎంసి చైర్మన్ దూడల శివనాగభవాని మాట్లాడుతూ పాఠశాలలో అనేక రకాల మౌలిక వసతులను దాతల సహకారంతో ఏర్పాటు చేసుకుంటున్నామని, పాఠశాల అభివృద్ధికి దాతలు ఎంతగానో సహకరిస్తున్నారని తెలియజేస్తూ, దాతల యొక్క దాతృత్వాన్ని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు వేణు ఐనపూరు జడ్పీ హైస్కూల్ కు బదిలీపై వచ్చిన కేవలం ఏడు నెలల అతి తక్కువ కాలంలోనే 15 మంది దాతలు నుండి షుమారుగా రెండు లక్షల రూపాయలు విలువైన వస్తు సామగ్రిని సేకరించి పాఠశాలకు సమకూరేలా కృషి చేశారని తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు కొండా జయలక్ష్మి బసివిరెడ్డి దంపతులు, వీర్ల నాగరాజు, వీర్ల ఆదిశేషు, గ్రామ పెద్దలు డొక్కు వినోద్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ప్రధానోపాధ్యాయులు వేణు ఎంతగానో కృషి చేస్తున్నారని, ఐనపూరు, కూడేరు గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిధులను, గ్రామ పెద్దలను కలుపుకుంటూ పాఠశాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని, పాఠశాలను విద్యాపరంగా, క్రీడల పరంగానే కాకుండా అన్ని రంగాలలో కూడా ముందుండే విధంగా చిత్తశుద్ధితో, అంకితభావంతో కృషి చేస్తున్నారని అభినందించారు. ఇప్పటిలాగే ఇకముందు కూడా పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆ తొమ్మిది గ్రామాల విలీనమే లక్ష్యం





**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం పి. నైనవరం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సాధారణంగా ప్రతి నెల మూడవ శనివారం జరిగే ఈ కార్యక్రమాన్ని, ఈసారి పండుగ సెలవుల కారణంగా నాలుగవ వారంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి రోజూ కొంత సమయం కేటాయించాలని, బహిరంగ మలమూత్ర విసర్జనను పూర్తిగా అరికట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ నైనవరం పాఠశాలలో పారిశుధ్యం సరిగ్గా లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గం రెండు జిల్లాల్లో ఉండటం వల్ల ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా నున్న రోడ్డు సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. గత పాలకులు చేసిన తప్పులను తాను పునరావృతం చేయనని, ఈ గ్రామం సహా చుట్టుపక్కల ఉన్న తొమ్మిది గ్రామాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ గ్రామం మున్సిపాలిటీలో కలిస్తేనే తాగునీటి సమస్య, చెత్త సమస్య తీరతాయని, రోడ్లు కూడా అభివృద్ధి చెందుతాయని వివరించారు. ఈ ప్రాంతంలో తాగునీటిలో టీడీఎస్ స్థాయి 3000 వరకు ఉండటం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, నైనవరంలో 10 ఎకరాల విస్తీర్ణంలో కృష్ణా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ వెల్లడించారు. గ్రామంలోని రైస్ మిల్ బాయిలర్ వల్ల కలుగుతున్న కాలుష్యంపై ఇప్పటికే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో మాట్లాడానని, అనుమతి లేని పక్షంలో దానిని వెంటనే నిలిపివేయిస్తామని హామీ ఇచ్చారు. పేదలకు ఇళ్ల స్థలాల సమస్య త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల ఎంపీడీఓ విగ్గిన్స్, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, పి. నైనవరం గ్రామ టిడిపి అధ్యక్షులు బెజవాడ రామకృష్ణ, గన్నవరం ఏఎంసీ డైరెక్టర్ సాతులూరి కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ భట్టా చిన్నబ్బాయి, ధూళిపాళ్ల దేవేంద్రరావు, గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి చప్పిడి రమేష్, యూనిట్ ఇంచార్జి షేక్ నబి,అంబాపురం గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య,నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు చల్లగాలి సునీల్,కొల్లా ఆనంద్,జనసేన మండల ప్రధాన కార్యదర్శి పుచ్చయకాయల నాగ శ్రీను,జనసేన పార్టీ అన్నంశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకొండలమ్మ ఆలయ కాలక్షేప మండప పనులపై ఎమ్మెల్యేను కలసిన ఛైర్మన్ మోహన్, ఈఓ కొండలరావు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్, దేవస్థానము కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు శనివారం ఉదయం గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాముని కలిసి అవసరమైన పనుల గురించి విన్నవించడం జరిగినది. రూ.30 లక్షలు మ్యాచింగ్ గ్రాంట్ కాగా 60 లక్షలు సిజిఎఫ్ నిధులతో మొత్తము 90 లక్షల రూపాయలతో సదరు కాలక్షేప మండపము పనులు శరవేగంగా జరుగుచున్నవి. శ్రీ అమ్మవారి దేవస్థానంలో ప్రసుత్తం జరుగుతున్న అభివృద్ధి పనులు కాలక్షేప మండపం నిర్మాణమునకు చేర్చి మగురుదొడ్లు, స్నానపు గదులు మూసివేసియుడుట వలన భక్తుల రద్దీ దృష్యా సరిపోవుట లేదు ఎంఎల్ఏ ఆదేశానుసారం ఆర్డబ్ల్యుఎస్ మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మాణం చేయుట గురించి తదుపరి చేయవలసిన అవసరమైన పనులు గురించి చర్చించుట జరిగినది.

## అభివృద్ధి పనులను పరిశీలించిన వికృతి



**పెడన, మేజర్ న్యూస్ :** పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం, ఆకులమన్నాడు గ్రామంలో 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు 36.00 లక్షలతో నిర్మిస్తున్న విలేజ్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను జనసేన సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ వికృతి శ్రీనివాస్ బాబు (కొరియర్ శ్రీను) పరిశీలించామన్నారు. ఈ మేరకు అయన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జరుగుతున్న ఈ పనులు త్వరగా పూర్తవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.డి. రఫీ, ఉప సర్పంచ్ నాని, పుప్పాల రాంబాబు, మున్నా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు ఆడపిల్లలు చదువు అవనికి వెలుగు




**కోడూరు మేజర్ న్యూస్ :** ఆడపిల్లల చదువు అవనికి వెలుగని కోడూరు పిహెచ్సి వైద్యాధికారిని సంయుక్త అన్నారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా కోడూరు శివారు స్వతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాణి సంయుక్త ఆడపిల్లల సంరక్షణ పట్ల బాల్య వివాహాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జనవరి 24 :** జిల్లాలో 202526 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, "ప్రేరణ స్ఫూర్తి భవితకు భరోసా" అనే స్టడీ మెటీరియల్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక జిల్లా పరిషత్ నిధులతో ముద్రింపజేసి, జిల్లా పరిషత్ పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులందరికీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గుడ్లవల్లేరు మండలంలో సమర్థవంతంగా అమలు చేయడంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ ప్రత్యేక చొరవ తీసుకొని, విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని, మండలంలోని పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సకాలంలో అందేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, కౌతరం జడ్పీ హైస్కూల్‌లో శనివారం ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ చేతుల మీదుగా "స్ఫూర్తి" స్టడీ మెటీరియల్‌ను 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఓ1 జి. జగన్మోహన్ రావు, సంబంధిత హైస్కూల్ హెడ్‌మాస్టర్, 10వ తరగతి బోధనా ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొని, విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పదవ తరగతి విద్యార్థుల భవితవ్యానికి బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పల హారిక దూర దృష్టితో పాటు, ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ కార్యదక్షత, సమన్వయం కలసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాయని ఎంఇఓ-1 జి. జగన్మోహన్ రావు తెలిపారు.



## శ్రీ వేంకటేశ్వర స్వామికి విశేషాభిషేకాలు

### నేడు రథసప్తమి సందర్భంగా సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్న దేవదేవుడు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేక సేవలు నిర్వహించారు. ఆదివారం రథసప్తమిని పురస్కరించుకుని ముందు రోజు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. పంచామృతంతో నిర్వహించిన అభిషేకాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా భక్తులను వేదంపండితులు ఆశీర్వదించటంతో పాటు తీర్థ ప్రసాదాలు అందచేశారు. రథసప్తమిని పురస్కరించుకుని దేవదేవుడు ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి రాజగోపురం ఎదురుగా భక్తులకు సూర్యప్రభ వాహనంలో దర్శనం ఇస్తారు. సాయంత్రం చంద్ర ప్రభ వాహనంలో గ్రామంలో విహరిస్తారు. ఆదివారం రథసప్తమి రావటం విశేషమని, ఈ విశేషమైన రోజున భక్తులు సూర్యప్రభ వాహనంలో ఆసీనుడైన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే మంచిదని వేద పండితులు వివరించారు.

## 27 మందికి శుక్లముల ఆపరేషన్లు



**వత్సవాయి జనవరి 24 మేజర్ న్యూస్:** జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో శంకర్ నేత్ర చికిత్సలయం ఉయ్యూరు కేంద్రంగా 27 మందికి శుక్లముల ఆపరేషన్లు. ఈనెల 21వ తేదీన మంగోల్లు గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో శుక్లములు పొరలు ఉన్న వారిలో జయప్రద ఫౌండేషన్ ప్రత్యేక వాహనంలో ఉయ్యూరు వైద్యశాలకు తరలించి ఆపరేషన్లు నిర్వహించటమైనది. 30 మందిని ఆపరేషన్ చేయుటకు తీసుకొని వెళ్లగా వారిలో 27 మందికి ఆపరేషన్లు నిర్వహించి ఈరోజు వారి స్వగ్రామం మంగోల్లునకు ప్రత్యేక వాహనంలో తీసుకొని రావటం అయినది.

## బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.మేరీ అన్నారు. మండలంలోని కౌతవరం కాశీగూడెం అంగన్వాడి కేంద్రం వద్ద ఐసిడిఎస్ గుడివాడ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ ఆడపిల్లకు 18 సంవత్సరాలు లోపు వివాహము చేయకూడదని అలాగే మగవానికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు నిర్వహిస్తే చట్టరీత్యా నేరమే కాక శారీరక, మానసిక ఇబ్బందుల బారిన పడతారని తల్లులకు కిషోర్ బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మసీద్ గురువులు షేక్ నయయ్, అంగన్వాడీ కార్యకర్త టి నాగమణి పాల్గొన్నారు.

## సోమవారం మీకోసం కార్యక్రమం రద్దు...

జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : జనవరి 26వ తేది సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, పత్రికా ముఖంగా తెలియజేశారు. కావున ఫిర్యాదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ తెలిపారు.

## స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం

మొవ్వ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెదపూడి గ్రామపంచాయతీలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రపై శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాతా రజనీ, కార్యదర్శి జి. కృష్ణ మోహన్, ప్రధానోపాధ్యాయులు పి. కరుణాకర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్యకార్మికులు ఉపాధ్యాయులు, విద్యార్థులు అంగన్వాడీ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ నెల థీమ్గా నిర్ణయించిన జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్రా ద్వారా నిరంతరం పారిశుధ్యం నిర్వహించటమే కాకుండా అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించాలని తెలిపి అవగాహన కల్పించారు.

## ఢిల్లీకి మొవ్వ విద్యార్థినిలు

మొవ్వ మేజర్ న్యూస్ : 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనటానికి మండల కేంద్రమైన మొవ్వ పి.ఎం. శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు తమ గైడ్తో కలిసి దేశ రాజధాని ఢిల్లీకి తరలి వెళ్లారు. ఈ విద్యార్థులలైన కే. సౌమ్య, డి. స్నేహశ్రీ బ్రెస్ట్ క్యాన్సర్ మీద అవగాహన కల్పించే కార్యక్రమానికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. ఉమాశ్రీతెలిపారు. గణతంత్ర దినోత్సవం వేడుకలలో ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమాలలో ల్యాప్ టాప్ ద్వారా ఈ అంశాన్ని ప్రజెంట్ చేయనున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు.

## విద్యుత్ అదాలత్లో 18 ఫిర్యాదులు పరిష్కారం

అవనిగడ్డ మేజర్ న్యూస్ : కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెసల్ ఫోరమ్ విజయవాడ వారి ఆధర్వంలో జరిగిన ప్రత్యేక విద్యుత్ వినియోగదారుల అదాలత్ లో 18 వ్రాతపూర్వక ఫిర్యాదు రాగా వెంటనే పరిష్కరించినట్లు ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమా వెంకట సుధాకర్ తెలిపారు. శనివారం స్థానిక కామ్రేడ్ బుచ్చి కోటయ్య విజ్ఞాన భవనంలో జరిగిన విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో పలు విద్యుత్ సమస్యలను పరిష్కరించారు. అనంతరం జరిగిన విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సులో వినియోగదారులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ఎఫ్ చైర్మన్ జస్టిస్ యన్.విక్టర్ ఇమ్మానుయేల్,, ఫోరమ్ కు సంబంధించిన సాంకేతిక సభ్యులు. కృష్ణా నాయక్, ఆర్థిక సభ్యులు. కృష్ణ, సూపరింటెండింగ్ ఇంజనీర్ చిరంజీవి, కృష్ణ సర్కిల్, మచిలీపట్నం, స్వతంత్ర సభ్యురాలు.ఎ. సునీత, డివిజన్లోని విద్యుత్ అధికారులు పాల్గొన్నారు

## బాధ్యతలు చేపట్టిన ఏ.ఓ, ఎస్ ఏ



మొవ్వ మేజర్ న్యూస్: మండల పరిషత్ పరిపాలనాధికారిగా నియమతులైన వేముల సురేష్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. అలాగే సీనియర్ అసిస్టెంట్ గాతాళ్ల పాలెం హైస్కూల్ నుంచి బదిలీపై విచ్చేసినదొడ్డాకులపావని కూడా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి పమిడిముక్కల మండలం ఎంపీడీఓ వీర్ల.సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీఓ పి. త్రినాథ్,టైపిస్ట్ వైఎస్ఆర్ ప్రసాద్, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ విశ్రాంత సీనియర్ అసిస్టెంట్, రాష్ట్ర యూనియన్ నాయకులు సి. హెచ్. అశోక్ కుమార్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఏ. ఓ ను శాలువాతో పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

# నేడు రథసప్తమి

## ముస్తాబైన వేకనూరు సూర్య దేవాలయం

### ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న వేకనూరు





అవనిగడ్డ మేజర్ న్యూస్ : కృష్ణా జిల్లా వేకనూరు గ్రామంలో కొలువై ఉన్న సూర్య నారాయణ స్వామి దేవాలయం ఆదివారం జరగనున్న రథసప్తమి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆధ్యాత్మిక గ్రామంగా పేరొందిన వేకనూరు గ్రామంలో 22 ఆలయాలు ఉండగా. దాదాపు 16 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన తుంగల వీర వసంతరావు ఇందిరా దంపతులు కోటిన్నర వ్యయంతో అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని పోలిన ఆలయాన్ని నిర్మించి సూర్యనారాయణ స్వామివారిని ప్రతిష్టించారు. ప్రముఖ సిద్ధాంతి పాకలపాటి రామచంద్రరావు సూచనతో మరో 50 లక్షలు వ్యయంతో ఆలయాన్ని అందంగా ఆధునికరించారు. ప్రతి ఏటా రథసప్తమి రోజున అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సూర్యభగవానునికి అంకితమైన ఈ ఆలయంలో ప్రతి ఏడాది నిర్వహించే రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రథసప్తమి రోజున ఉదయం బ్రహ్మీ ముహూర్తం నుంచే సూర్యనారాయణ స్వామికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించనున్నారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహలను రథంపై ఊరేగింపుగా గ్రామ వీధుల్లో తీసుకెళ్లే కార్యక్రమం భక్తులను ఆకట్టుకునేలా సాగనుంది. సూర్య జయంతిగా భావించే రథసప్తమి రోజున సూర్యోదయానికి ముందు ఆలయ ప్రాంగణంలో నిర్వహించే సూర్య నమస్కారాలు, ఆదిత్య హృదయం పారాయణం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచే కాకుండా సమీప జిల్లాలైన గుంటూరు పశ్చిమగోదావరి జిల్లాల నుంచి నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఆలయ సిద్ధాంతి పాకలపాటి రామచంద్రరావు ఆలయ అర్చకులు దీవి నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు సూర్యనారాయణ స్వామికి విశేష అభిషేకాలు చేసి నిజరూప దర్శనం కల్పిస్తారు. 10 30 నిమిషాలకు శాంతి కల్యాణం కనుల పండుగగా జరిపిస్తారు అనంతరం భక్తులకు అన్న సమారాధన సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారిని గ్రామోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. తుంగల ఇందిరా దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, ప్రసాద వితరణ, క్యూలైన్ల ఏర్పాటు పర్యవేక్షించారు. రథసప్తమి పురస్కరించుకుని ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించారు. ఆధ్యాత్మిక గ్రామంగా పేరొందిన వేకనూరులో రథసప్తమి వేడుకలు భక్తి శ్రద్ధలతో, వైభవంగా జరగనున్న నేపథ్యంలో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. సూర్యభగవానుని కృపతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఆయుష్షు, సౌభాగ్యం కలగాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

## అవనిగడ్డలో ఈ నెల 28న జాబ్ మేళా



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28న అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మండలి వెంకట్రామ్ కోరారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 28వ తేదీ ఉదయం 9గంటలకు ఈ జాబ్ మేళా ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ నైపుణ్యం.ఏపీ.జీఓవీ.ఇన్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాకు టెన్త్, ఇంటర్, డిప్లమా, డిగ్రీ, ఫార్మసీ చదివిన 18-35 ఏళ్ల అభ్యర్థులు అర్హులు అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్పన భాను, డిగ్రీ కళాశాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బంది పృథ్విజ, ప్రశాంత్, కూటమి నాయకులు భోగిరెడ్డి బుజ్జి, యలవర్తి ఆది, మండలి శివప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రతి బాలిక వారి హక్కును వినియోగించుకోవాలి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : బాలికల దినోత్సవం సందర్భంగా వన్నారు కానూరు గ్రామములో ఉన్నత పాఠశాలలో సి ఆర్ వై సంస్థ ద్వారా జాతీయ బాలికల సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి బాలిక వారి హక్కును వినియోగించుకోవాలి అని తెలియజేశారు.18 సంవత్సరాలు నిండిన బాలికలు మాత్రమే వివాహం చేసుకోవాలని చెప్పారు, బాల్య వివాహాలు చేసుకోవడం నేరము అని తెలియచేశారు బాలికలను ప్రోత్సహిస్తూ పదవ తరగతి పరీక్షల్లో 550 మార్కులు కలిగి ఉత్తీర్ణ పొందిన వారికి 10000/- బహుమతి అందజేస్తానని చెప్పారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా కొనసాగినప్పుడు స్త్రీల రక్షణ గురించి వారి సమానత్వం గురించి చట్టాలు తెచ్చారని తెలియజేశారు.తదుపరి స్కూల్ హెచ్ఎం బాలికలు ఉన్నత విద్యను కొనసాగించి ఉద్యోగాల్లో కొనసాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపు వెంకటరమణ, విజయ్, గుగిలనరేంద్ర, చిటికినేటి నాగరాజు,సచివాలయ సిబ్బంది,స్కూల్ టీచర్స్, మెడికల్ డిపార్ట్మెంట్ ఎస్ యం ఎస్ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలి



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ విద్యార్థులు భాగస్వాములుగా ఉండి చెట్లను కాపాడాలని ప్రిన్సిపాల్ రమేష్ బాబు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ చైతన్య స్కూల్ లో శనివారం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు ఐటీసీ, వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వావ్) సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్షిప్ లో తాము సేకరించిన ఓల్డ్ బుక్స్ ఏజీవీస్- ఐటీసీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భముగా చైతన్య ప్రిన్సిపల్ రమేష్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగమైన చెట్లను కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. వావ్ ప్రతినిధి హరీష్ మాట్లాడుతూ వాడిన కాగితాన్ని రీసైకిల్ చేయడం ద్వారా కేవలం 1 మెట్రిక్ టన్ను (1,000 కిలోల) కాగితంతో మన భూమిని అనేక రకాలుగా రక్షించవచ్చన్నారు. అదే కాకుండా, ఇది 1,500 లీటర్ల ఇంధనాన్ని ఆదా చేస్తుంది,, సుమారు 1 టన్ను కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించి వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. కాగితాన్ని రీసైకిల్ చేయడం ద్వారా మనం చెట్లు, నీరు, విద్యుత్ను కాపాడుతున్నాం, భూమిని శుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతున్నాం. ప్రతి ఒక్కరు రీసైక్లింగ్ కు సహకరిస్తే చెట్లను కాపాడుకోవచ్చున్నారు. అనంతరం వివిధ అంశాల్లో ఉత్తమంగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వావ్ ప్రతినిధి హరీష్, డీన్ సుధాకర్, సి ఇంచార్జి శివాజీ, ఏ ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విజయవంతంగా జగ్గయ్యపేటలో నో టు డ్రగ్స్ వాక్‌థాన్




**జగ్గయ్యపేట, జనవరి 24, మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో విజయవంతంగా జగ్గయ్యపేటలో నో టు డ్రగ్స్ వాక్‌థాన్ జరిగింది. ఈ వాక్‌థాన్ వివేకానంద విగ్రహం వద్ద నుండి చిల్లకల్లు రోడ్ లో ఉన్న చత్రపతి శివాజీ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల యువతలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడులు ఏర్పడతాయని, దీని ప్రభావం కుటుంబాలు, సమాజంపై పడుతుందన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా యువతకు అవగాహన కల్పించడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యంత అవసరమన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, డ్రగ్ రహిత సమాజం కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలకు మున్సిపాలిటీ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. బీజేపీ అధికార ప్రతినిధి నోముల రఘు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం యువతను తప్పుదారి పట్టిస్తున్నదని, ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిలవాలని ఆయన సూచించారు. ఈ వాక్‌థాన్‌లో టీడీపీ సీనియర్ నాయకులు శ్రీరాం చిన్నబాబు, జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్లు, ఎస్.వి.ఆర్ అమ్మాణి, వాగ్దేవి నర్సింగ్, డిగ్రీ కాలేజీ విద్యార్థులు, విశ్వ భారతి కాలేజీ విద్యార్థులు, లైఫ్ స్కిల్స్ వొకేషనల్ కాలేజీ విద్యార్థులు, డ్వాక్రా, మెప్మా సభ్యులు,ఈగల్ టీమ్, స్థానిక పోలీస్ సిబ్బంది సుమారు 1000 మందికి పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాల్గొన్న వారందరూ 'నో టు డ్రగ్స్' నినాదాలతో ర్యాలీ నిర్వహించి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బలమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

# ఫిబ్రవరి 16 నుండి సహకార సంఘ ఉద్యోగస్థులు నిరవధిక సమ్మె పిలుపు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఫిబ్రవరి 16వ తేదీ నుంచీ ఉద్యోగస్తులు నిరవధిక సమ్మె చేపట్టేందుకు సమాయత్తం అయినట్లు సంఘ రాష్ట్ర నాయకులు చంద్ర రవికుమార్, కృష్ణాజిల్లా అధ్యక్షులు తోట కృష్ణారావులు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జ ఏ సి) పిలుపు మేరకు డిసెంబర్ 6 నుండి దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 27 నుండి సహకార శాఖ కమిషనర్ ఆఫీస్ గుంటూరు(శ్యామల నగర్)లో నిరసనలు తెలియజేస్తూ వంటా వార్పు కార్యక్రమం చేయాలని నిర్ణయించామనీ... ఈ నిరసనలు ఫిబ్రవరి 12వ తారీఖు వరకు దశల వారీగా కొనసాగుతాయన్నారు. ఆ తర్వాత 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘ ఉద్యోగస్తులందరితో గుంటూరు సహకారశాఖ కమిషనర్ ఆఫీస్ ని ముట్టడించేందుకు నిర్ణయించమన్నారు. ప్రభుత్వం కానీ, అధికారులు కానీ జ ఏ సి కమిటీతో చర్చించి తమ యొక్క న్యాయమైన కోర్కెలను పరిష్కరించకపోతే ఫిబ్రవరి 16వ తేదీ నుండి సహకార సంఘాలన్నింటికి తాళం వేసి సమ్మె కు సిద్ధమని ప్రకటించారు.

**ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి**

సహకార ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని నేతలు డిమాండ్ చేశారు. జి. ఓ నెం. 36 వెంటనే అమలుపరిచి ఉద్యోగస్థులందరికి ప్రొసిడింగ్స్ ఇచ్చి డి.ఎల్.ఎస్.ఎస్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలనీ, ఉద్యోగులకు ప్రతి 5 సంవత్సరాలకు వేతన సవరణ చేయవలసి ఉండగా ఇప్పటి వరకు జరగనందున 2019, 2024 తాలుకు పెండింగ్ లో వున్న వేతన సవరణలు చేయాలని అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని కోరారు. 2019 తరువాత సంఘాలలో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలనీ.. ది. 01.03.2019 నుండి పి.ఏ.సి.ఎస్ లకు హెచ్. ఆర్ పాలసీ అమలు చెయ్యనందున ఆయా పాలక వర్గాలు, సంఘాల పని కుంటుపడకుండా ఉండాలని ఉద్యోగులను నియమించారనీ.. ఈ తాత్కాలిక ఉద్యోగులు సొసైటీ వర్క్ లో, కంప్యూటరీకరణ చేయడంలో అనుభవం సంపాదించిన నేపథ్యంలో వీరిని రెగ్యులర్ చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సిలింగ్ విధించి 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని కోరారు. సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరాల రిటైర్మెంట్ వయస్సు అమలుపరచాలని కోరారు. సంఘాలలో ఉద్యోగుల జీతాలను డ్యూటులో ఉంచడం జరిగిందనీ... కార్మికుడు పనిచేస్తే జీతం చెల్లిస్తారు ఆ జీతాన్ని తిరిగి కట్టాలి అనే విధానం ఏ డిపార్ట్మెంట్ లోనూ లేదనీ.. అందు వలన ఉద్యోగుల డ్యూటు పద్దులను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# కీ. శే. గొర్రెపాటి నవనీతి కృష్ణ సేవలు పలువురికి ఆదర్శం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల గ్రామంలో ఘంటసాల వారసత్వ విగ్రహాల సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన తానా మాజీ అధ్యక్షులు, ఎన్నారై కీర్తిశేషులు డాక్టర్ గొర్రెపాటి నవనీత కృష్ణ విగ్రహాన్ని మాజీ మంత్రి వడ్డే శోభన్నాద్రీశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు నవనీత కృష్ణ పశు పోషకలు అని, ఆయన ఘంటసాల గ్రామానికి చేసిన సేవలు ఆదర్శనీయమని ఆయన మరణం ఈ ఘంటసాల గ్రామానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజలకు వైద్యం అందించాలని సేవా భావం ఉండేదని, కుటుంబము, గ్రామం అనే తేడా లేకుండా ఉండేవారిని ఆయన గొర్రెపాటి విద్య ట్రస్ట్ కు కూడా ఎంతో సహకారం అందించారని, కానీ, విధి కనికరించలేదని ఆయన ఆవేదన చెందారు. ఎన్నారై రంగనాథ్ బాబు మాట్లాడుతూ మా సోదరుడు ఎంతో సేవాభావంతో ఉండేవారని పేద ప్రజలకు వైద్యం అందించాలని తపనతో ఉండేవాడని, పేద ప్రజల కొరకే అమరావతిలో మల్టీస్పెషల్టి హాస్పిటల్కు 600 కోట్లతో ప్రాజెక్టు చేసే తపనతో ఉన్నారని, కానీ అనారోగ్యంతో నవనీతి కృష్ణ మరణించడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ (రాజా) మాట్లాడుతూ నవనీతి కృష్ణ చేసిన సేవలకు కుటుంబ సభ్యులు కూడా ఆయనకు సహకరించి ఉండటమే దానికి ఆదర్శం అన్నారు. నవనీతి కృష్ణ భార్య జయశ్రీ, కుమారుడు, డాక్టర్ విజయ్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఘంటసాల పిఎసిఎస్ అధ్యక్షులు బండి పరాత్పర రావు, గొర్రెపాటి వెంకట నరసింహారావు (చంటిబాబు) టిడిపి నాయకులు మేక కృష్ణమోహన్, తెదేపా సీనియర్ నాయకులు దిరిశం వెంకటరావు, గొర్రెపాటి శ్రీనివాసరావు గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళలకు రంగోలి పోటీలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం సాయంత్రం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలు ప్రాంగణంలో మహిళలకు రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ రంగోలి పోటీల్లో పలువురు మహిళలు పాల్గొనగా అందులో దాసరి నాగ మహాలక్ష్మి, తాత ఎన్విఎల్ స్వరూప ప్రథమ, ద్వితీయ బహుమతులకు ఎంపికయ్యారు. పాలమూరు సీత, బి ఎల్ నాగమణి సంయుక్తంగా తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి ఈనెల 25వ తేదీ ఆదివారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జరగనున్న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకోనున్నారు. ఈ కార్యక్రమం లో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్ఓ చం ద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి. ఎస్ డి సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ పోతురాజు, తహసిల్దారు మధుసూదన్, పలువురు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాడి రైతుల కొరకు పశువైద్య చికిత్సలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని మండల పశు వైద్య హాస్పిటల్ డాక్టర్‌తో కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. పశువులకు నట్టల నివారణకు మందులు అదేవిధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారు కావున పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి శ్రీనివాసరావు, కలేకూరి రవి కుమార్, మాజీ సర్పంచ్ గరికపాటి స్వామిదాసు, గంగాదేవి చెరువు నీటి సంఘం అధ్యక్షులు వాకదాని నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు నక్కనబోయిన సాంబయ్య, నక్కనబోయిన జమలయ్య, నక్కనబోయిన శ్రీనివాసరావు, వాకదాని నాగరాజు, నక్కనబోయిన గోపాలరావు, నక్కనబోయిన కాళేశ్వరరావు, సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ తిరుపతమ్మ, పాడి రైతులు బొర్రా వెంకటేశ్వరరావు, వేములకొండ ఏసుబాబు, ఈతాకుల ప్రవీణ్, వేములకొండ నరేంద్ర పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేద్దాం..



**పెడన, మేజర్ న్యూస్ :** విద్యార్థుల కనీస విద్యా సామర్థ్యాల పెంపునకు సమిష్టిగా కృషి చేద్దామని పెడన మండల విద్యాశాఖ అధికారి 2 పి. సుబ్రమణ్యం పేర్కొన్నారు. శనివారం గూడూరు మండలంలోని కప్పలదొడ్డి ఉన్నత పాఠ శాలలో జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగులో ఆయన మాట్లాడుతూ 75 రోజుల జిఎఫ్ఎల్ఎన్ ప్రణాళిక అమలుకు అందరం కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా అంగలూరు డైట్ అధ్యాపకులు మద్ది బాబూ రాజేంద్రప్రసాద్ హాజరై ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు ఆకర్షణీయమైన బోధన సామాగ్రితో ఆసక్తికరంగా విద్యా బోధన జరగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. సుధారాణి మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు బాగా చదవడం, రాయడం వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాదయాత్రలతో అధికారంలోకి రావడం భ్రమ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పాద యాత్రలతో అధికారంలోకి రావాలనుకోవడం భ్రమ అని ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానంటూ అసెంబ్లీకి రాకుండా ప్యాలస్లకే పరిమితమైన వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి అధికారం కోసం 2027లో పాదయాత్ర చేస్తానని అనటం సిగ్గుచేటనీ, పాదయాత్రల ట్రెండ్ ముగిసిందని చల్లపల్లి మండల టీడీపీ నేతలు విమర్శించారు. శనివారం చల్లపల్లిలో జరిగిన విలేకర్ల సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ లు మాట్లాడారు. అధికారం కోసం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేసినా దేశప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆమోదించలేదనీ, పాదయాత్ర చేస్తే అధికారంలోకి వస్తామని ఆశించటం భ్రమ అన్నారు. ఒక్కఛాన్స్ అన్నందుకు రాష్ట్ర ప్రజలు అవకాశమిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధఃపాతాళానికి తీసుకువెళ్లిన విషయం ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. పాదయాత్ర సంగతి పక్కన పెడితే చేసిన పాపాలకు పరిహారంగా జగన్ మోకాళ్ల యాత్ర చేయాలని సూచించారు. అమరావతి రైతులను ఎంతగానో క్షోభకు గురిచేసినందుకు, ఏతప్పు చేయని చంద్రబాబును జైలుకు పంపిన పాపం ప్రక్షాళన కావాలంటే మోకాళ్ల యాత్ర ఒక్కటే మార్గమని ఎద్దేవాచేశారు. జగన్తో పాటు లక్ష్మీపార్వతిని కూడా మోకాళ్ల యాత్రకు తీసుకువెళ్లాలని సూచించారు. జగన్ అధికారంలోకి రావటం కల అని తెలిపారు. సమావేశంలో టీడీపీ నేతలు నాదెళ్ల వెంకట నరసయ్య, షేక్ నబీఘోరి, మోర్ల శివ, తాతా ప్రదీప్ లు ఉన్నారు.

# మరాఠా సమాజ సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తున్న మరాఠా సమాజానికి సంబంధించిన రిజర్వేషన్, కుల ఏకీకరణ, సెంట్రల్ ఓబీసీ గుర్తింపు అంశాలను పరిష్కరించేందుకు తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమ, హ్యాండ్‌లూమ్స్ & టెక్స్టైల్స్ శాఖ మంత్రి ఎస్. సవిత స్పష్టం చేశారు. మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలసి, రాష్ట్రంలో మరాఠా సమాజం ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మరాఠా వెంకట్ సోమాజీ మరాఠా సమాజ సమస్యలను మంత్రికి వివరించారు. ఈ అంశాలపై స్పందించిన మంత్రి ఎస్. సవిత, మరాఠా సమాజానికి సంబంధించిన రిజర్వేషన్, సెంట్రల్ ఓబీసీ అంశాలను సీరియస్‌గా పరిశీలిస్తామని అన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి, న్యాయమైన పరిష్కారం దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ విషయంలో తన సంపూర్ణ సహకారం ఉంటుంది అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్రప్రదేశ్ నాయకులు మంత్రిని ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటం, దక్షిణ భారతంలో మరాఠాల చరిత్రపై పుస్తకాన్నిఅందజేసి ఘనంగా సత్కరించారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో విజయవాడను ఎల్లప్పుడూ ముందంజలో నిలబెట్టాలి

## విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని 27వ డివిజన్ దుర్గాపురం, శ్రీ తాడిపనేని వెంకటేశ్వరరావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ఆవరణలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ప్రతినెల మూడో శనివారం నిర్వహించే "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజల భాగస్వామ్యంతో శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని, పాఠశాలలో మొక్కలు నాటి, స్వచ్ఛతను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని సెంట్రల్ నియోజకవర్గంలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. 2024 సంవత్సరంలో విజయవాడ నగరానికి గార్బేజ్ ఫ్రీ సిటీగా 5 స్టార్ రేటింగ్ రావడం గర్వకారణమని, ఆ గుర్తింపును కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అని స్పష్టం చేశారు. విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు సమిష్టిగా పనిచేస్తేనే విజయవాడను ఎల్లప్పుడూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో ముందంజలో నిలబెట్టగలమని అన్నారు. భవిష్యత్తులో కూడా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అవిరామంగా కొనసాగిస్తూ, ప్రతి ఇంటికీ అవగాహన కల్పించి, రోడ్లపై చెత్త లేకుండా, పబ్లిక్ టాయిలెటింగ్ పూర్తిగా నిర్మూలించి, శుభ్రమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని లక్ష్యంగా ముందుకు సాగుతామని బొండా ఉమ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో:- సెంట్రల్ నియోజవర్గ కోఆర్డినేటర్, డివిజన్ ఇంచార్జ్ నవనీతం సాంబశివరావు, కార్పొరేటర్ మల్లేశ్వరి, డివిజన్ అధ్యక్షులు దాసరి జయరాజు, మద్దాల రుక్మిణి, బండారు కొండ, ఎ. శ్రీనివాస్ రెడ్డి (ఇఇ), బి. రామకృష్ణ (డివై ఇఇ), డాక్టర్ పి. అన్నపూర్ణ (ఏఎంఓహెచ్ 1 & 2 ఇన్‌చార్జ్), జి. జగదీశ్వరి (సిడివో-2) పాల్గొన్నారు.

# స్వచ్ఛ జిల్లా లక్ష్య సాధనకు కృషి..

**స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**ఉద్యోగులతో కలిసి నగరంలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్**





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వచ్ఛ జిల్లా లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన నగరంలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యాలయ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పది సూత్రాలు రూపొందించిందని, అందులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఒకటని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆ విధంగా ప్రతి నెలలో ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంచుకుని, ఇతర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి శుభ్రం చేస్తూ ముందుకెళ్తున్నామని, నేడు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశామన్నారు. అదేవిధంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆ నెలకు నిర్దేశించిన ఇతివృత్తం ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెబుతూ, ఈ నెలకు జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర అనే ఇతివృత్తం అని తెలిపారు. గత నెలలో స్వచ్ఛమైన గాలి క్లీన్ ఎయిర్ అనే ఇతివృత్తంతో కార్యక్రమం నిర్వహించామన్నారు. నగరంలో కాలుష్య రహిత వాయువు లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పెట్రోల్, డీజిల్ వంటి చమురు ఆధారిత వాహనాలకు బదులుగా సైకిల్ వినియోగంతో వాయు కాలుష్యం తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. కలెక్టరేట్లో విధులకు హాజరయ్యే జిల్లా కేంద్రం పరిధిలోని ఉద్యోగి సైకిల్ లేదా కాలినడకన విధులకు హాజరు కావాలని సూచించామని, చాలామంది ఉద్యోగులు స్వచ్ఛందంగా అలా రావడం అభినందనీయమన్నారు. సైకిల్ తొక్కడం వల్ల మంచి ఆరోగ్యం పెంపొందడమే కాకుండా శబ్ద, వాయు కాలుష్యం తగ్గి ప్రకృతికి మేలు జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో సైకిల్ తొక్కడాన్ని ప్రోత్సహించేందుకు జిల్లాలోని ప్రజలకు అందుబాటు ధరలో ఈసైకిల్ ను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నామని, సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, జిల్లా రిజిస్ట్రార్ ఎంఎస్ గోపాలకృష్ణ మూర్తి, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, కలెక్టరేట్ ఏవో రాధిక, డీఈవో యు వి సుబ్బారావు, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 20 కిలోమీటర్లు సైకిల్ తొక్కిన కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గూడూరు గ్రామం పర్యటనలో భాగంగా మచిలీపట్నం నుంచి గూడూరుకు, అదేవిధంగా తిరిగి గూడూరు నుంచి మచిలీపట్నంకు దాదాపు 20 కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. జిల్లా కలెక్టర్ సైకిల్ తొక్కుతూ వెళ్లడాన్ని మార్గం వెంబడి పలువురు ఆసక్తిగా గమనించారు. గతంలో సైతం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం నుంచి మంగినపూడి బీచ్కు దాదాపు 25 కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణించి అందరి దృష్టిని ఆకర్షించారు. సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన ఆచరణాత్మకంగా చూపుతూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకుందాం..

### జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు అత్యంత ముఖ్యం అని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వాహనదారులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలో మూడు స్తంభాల సెంటర్ కు సమీపంలోని జాతీయ రహదారులు 65, 216 కూడలి వద్ద మచిలీపట్నంవిజయవాడ జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని, హెల్మెట్ తలకు రక్షణ కవచమని, ఇది ప్రమాద సమయంలో తలకు, మెదడుకు తీవ్రమైన గాయాలు కాకుండా కాపాడుతుందన్నారు. హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ తోలవద్దని హితవు పలికారు. కలెక్టర్ తో పాటు ట్రాఫిక్ సిఐ సున్న రాజు, ఎస్సై ఏ రామశాస్త్రులు, తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థుల ర్యాలీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కమ్యూనిటీ హాల్, హాస్పిటల్, హాస్టల్ పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలను చెత్తను శుభ్రం చేసి కాలేజీ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పర్యావరణం గురించి వివరించి మొక్కలు నాటడం ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ మొదలగు కార్యక్రమాలపై అవగాహన, ర్యాలీ ప్రతిజ్ఞ మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. మనరాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా రూపొందించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జెడ్.రోజా రమణి, స్వచ్ఛంద నోడల్ ఆఫీసర్ జివి. రాఘవమ్మ, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ వి. వరలక్ష్మి, స్వచ్ఛ ఆంధ్ర లీడర్స్ కె.హేమప్రియ ఎన్ ఎల్ ఎస్ దీపిక, బోధన సిబ్బంది,నాలుగవ సంవత్సర నర్సింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999